# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 13-03-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1. ఆంధ్రప్రదేశ్‌లో లక్షా 75 వేల మంది డ్వాక్రా మహిళలను ఏడాదిలోగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు.**

**2. సమృద్ధి, సమానత్వం, పురోగతిలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలుస్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు.**

**3. ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ఏప్రిల్ 24వ తేదీ తర్వాత కళాశాలల ఖాతాల్లో జమ చేస్తామని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెల్లడించారు.**

**4. దీపం-2 పథకం కింద కోటి మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.**

**5. ఈ నెల 17వ తేదీ నుంచి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అధికారులను ఆదేశించారు.**

==========================

నియోజకవర్గాల పునర్విభజన పూర్తయితే భవిష్యత్తులో సుమారు 75 మంది మహిళలు శాసనసభకు వస్తారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. శాసనసభలో 'మహిళా సాధికారత' అంశంపై నిన్న ఆయన మాట్లాడుతూ.. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలూ ప్రభుత్వం తీసుకుంటోందని తెలిపారు. ఈ క్రమంలోనే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని డ్వాక్రా మహిళల్లో లక్షా 75 వేల మందిని ఏడాదిలోగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని ముఖ్యమంత్రి వివరిస్తూ...

..వాయిస్..25 సెకన్లు

----------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ మూడేళ్లలో తాగునీటి సౌకర్యాన్ని కల్పిస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ స్పష్టంచేశారు. శాసనసభలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ పద్దులపై చర్చ సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఉన్న 199 అన్న క్యాంటీన్లకు అదనంగా మరో 63 మంజూరు చేశామని, వీటిని 100 రోజుల్లో అందుబాటులోకి తెస్తామని

తెలిపారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రోలకు మూడు నెలల్లో టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని నారాయణ వెల్లడించారు.

---------------------------

సమృద్ధి, సమానత్వం, పురోగతిలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలుస్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల మొదటి రోజు ఆయన ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ప్రజలే కేంద్రంగా పరిపాలన సాగుతోందన్నారు. ఇందుకు ధైర్యవంతమైన సంస్కరణలు, నిర్ణయాత్మక నాయకత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర కొత్త బడ్జెట్ పురోగతికి మార్గనిర్దేశం చేస్తుందని గవర్నర్ భరోసా ఇచ్చారు. కాగా.. రాష్ట్ర శాసన సభా బడ్జెట్ సమావేశాలు ఈ నెల 27వ తేదీ వరకు జరగనున్నాయి.

---------------------------

విద్యారంగానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన వెయ్యీ 292 మంది జూనియర్ కాలేజీ లెక్చరర్లు, 400 మంది పాలిటెక్నిక్ కాలేజీ అధ్యాపకులకు నిన్న రాత్రి హైదరాబాద్‌లో ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 57 వేల 946 ప్రభుత్వ నియామకాలు చేపట్టామని చెప్పారు. తెలంగాణ భవిష్యత్‌కు అధ్యాపకులు బాటలు వేయాలని, అంకిత భావంతో పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు.

---------------------------

ఫీజుల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులపై ఉన్నత విద్యాసంస్థలు ఒత్తిడి చేస్తే చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. శాసనసభలో నిన్న ఆయన మాట్లాడుతూ.. ఈ ఏడాది నుంచి ఉన్నత విద్య ఫీజులను నేరుగా కళాశాలల ఖాతాలకు జమ చేస్తున్నామని, ఇప్పటికే ఒక విడత కింద 788 కోట్ల రూపాయలు విడుదల చేశామని వివరించారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి మిగిలిన ఫీజు బకాయిలు త్వరలోనే చెల్లిస్తామని మంత్రి లోకేష్ తెలియజేస్తూ..

.. వాయిస్.. 34

---------------------------

ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్షల్లో భాగంగా ఈరోజు ఇంటర్ ప్రథమ సంవత్సరం కెమెస్ట్రీ–పేపర్ 1, కామర్స్ పేపర్–1, సోషియాలజీ పేపర్–1, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్ –పేపర్ 1 పరీక్షలకు సెట్ నెంబరు 2 ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశారు.

కాగా.. తెలంగాణాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫిజిక్స్ పేపర్ 1 , ఎకానమిక్స్ పేపర్ –1 పరీక్షలు జరుగుతాయి.

---------------------------

భారత్‌ను అంతర్జాతీయ వినోద రంగానికి కేంద్రంగా మార్చేందుకు, వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్ టెయిన్ మెంట్–వేవ్స్ 2025 సదస్సును ముంబైలోని జియో వరల్డ్ గార్డెన్స్‌లో మే 1 నుంచి 4వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. దేశంలో మీడియా–వినోదరంగం అభివృద్ధి, వాణిజ్యపరమైన అవకాశాలను ప్రోత్సహించే

లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సృజనాత్మక, ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో. "క్రియేట్ ఇన్ ఇండియా" పేరుతో 31 అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నారు.

..ప్రోమో...

---------------------------

భారత్‌ను అంతర్జాతీయ వినోద రంగానికి కేంద్రంగా మార్చేందుకు, వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్ టెయిన్ మెంట్–వేవ్స్ 2025 సదస్సును ముంబైలోని జియో వరల్డ్ గార్డెన్స్‌లో మే 1 నుంచి 4వ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించనుంది. దేశంలో మీడియా–వినోదరంగం అభివృద్ధి, వాణిజ్యపరమైన అవకాశాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సృజనాత్మక, ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో. "క్రియేట్ ఇన్ ఇండియా" పేరుతో 31 అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నారు.

..ప్రోమో...

---------------------------

దేశవ్యాప్తంగా పాలు, పాల ఉత్పత్తులను ప్రోత్సహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని కేంద్ర సహకార శాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. రాజ్యసభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వైవీ సుబ్బారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆయన రాత పూర్వకంగా బదులిచ్చారు. శ్వేత విప్లవం 2.0లో భాగంగా దేశవ్యాప్తంగా 56 వేల 586 కొత్త డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని అమిత్ షా వెల్లడించారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశలో 6 వేల 702 కొత్త డెయిరీ సహకార సంఘాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

---------------------------

రాష్ట్రంలో పదవ తరగతి పరీక్షలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. ఈ నెల 17వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సచివాలయంలో నిన్న ఆయన పాఠశాల విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాల కలెక్టర్లు, పోలీస్ సూపరింటెండెంట్లు, జిల్లా విద్యాశాఖ అధికారులతో దృశ్య మాధ్యమం ద్వారా మాట్లాడారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని సూచించారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహా పరీక్షా కేంద్రంలోకి ఎవరూ సెల్‌ఫోన్లు తీసుకెళ్లకూడదని విజయానంద్ స్పష్టం చేశారు. కాగా.. పదవ తరగతి పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 3 వేల 450 పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశామని పాఠశాల విద్య డైరెక్టర్ వి.విజయరామరాజు తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఈఏపీసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశామని రాష్ట్ర ఉన్నత విద్యామండలి తెలిపింది. ఈ నెల 15వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభవుతుందని, అపరాధ రుసుము లేకుండా ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తులు సమర్పించవచ్చని నిన్న ఒక ప్రకటనలో పేర్కొంది. అనంతరం వివిధ దశల్లో అపరాధ రుసుముతో మే 16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోచ్చని వెల్లడించింది. మే 12వ తేదీ నుంచి విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపింది.

----------------------------

దీపం-2 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించామని ఆంధ్రప్రదేశ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం పండూరులో నిన్న నిర్వహించిన రచ్చబండలో ఆయన పాల్గొన్నారు.

======================